విషయము - చైత్ర,వైశాఖములు - ప్రమాదీచ.   సంపుటము-3
సంచిక-10,11

శ్రీ

చింతామణి

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము 3] రాజమహేంద్రవరము. [సంచిక ౧౦-౧౧.
విజయసంవత్సర చైత్ర వైశాఖమాసములు.



MRS. ANNIE BESANT.

అన్నాబాయి (ఆనీబెసెంటు) గారు.

ఆనీబెసెంటుదొరసాని ౧౮౪౭ వ సంవత్సరమునందు జన్మించినది. కాఁబట్టి

యామెవయస్సిప్పుడు నలువదియారు సంవత్సరములు. ఆమెతండ్రిపేరు "వుడ్డు" దొరగారు. అనీబెసెంటుగారి యైదవయేట ౧౮౫౨వ సంవత్సరమునందు తండ్రి మృతినొందఁగా, తల్లి తనబిడ్డలతో లండనునగరమునుండి హారోపట్టణమునకుఁ బోయి యక్కడకొందఱు విద్యార్థులకు భోజనసదుపాయము చేయుచు తన్మూలమున తనజ్యేష్ఠపుత్రునకు విద్యచెప్పించుచు జీవనము చేయుచుండెను. అనీబెసెంటు బాలురతోఁగూడి చదువుకొనుచిన్నతనములోనే బంతులాటలోను చెట్లనెక్కుటలోను సమర్థురాలుగా నుండెను. ఆసమయమునందు ధనికురాలయిన మేరియట్ దొరసానిగా రాచిన్నదానికి ధర్మార్థముగా చదువుచెప్పించెదనని చెప్పఁగా తల్లి తనకూఁతు నామెవెంట వారియొక్క గ్రామమునకుఁ బంపెను. అనీబెసెంటుగారామెతోఁగూడఁబోయి యామెకొమార్తెతోఁగలిసి విద్యాభ్యాసము చేయుచు వారి వెంట ఫ్రాంసుదేశమునకుఁబోయి యేడుమాసములుండి యక్కడ ఫ్రెంచిభాషను నేర్చుకొనెను. ఆమెమరల నింగ్లాండునకు వచ్చినతరువాత ఫ్రెంచిభాషను వృద్ధిపఱిచి జర్మనీభాషనుగూడ నేర్చుకొని సంగీతవిద్యయందు కృషిచేసి గానవిద్యలోఁగూడ ప్రవీణురాలయ్యెను. మేరియట్ దొరసాని తనవద్దనున్న కాలములో బెసెంటుగారిని నాటకశాలలకుఁగాని విందులకుఁగాని పోనియ్యలేదు. ఆచిన్నదాకాలములో ప్రొటెస్టాంటు మతము నవలంబించి యుండెను. మేరియట్ దొరసానినివిడిచి హారోపట్టణమునకు తల్లివద్దకు వచ్చిన తరువాత బెసెంటుగారు యథేచ్ఛముగా నాటకాదులను జూడఁబోవుచు, పడుచువాండ్రతోఁగలిసి నాట్యముచేయుచు, బంతులాటను విలువిద్యను నభ్యసించుచు, భాషాజ్ఞానము వృద్ధిపఱుచుకొనుచు కొంతకాలము లోకసుఖముల ననుభవించి తరువాత తల్లితోఁగూడ లండనునగరమునకు వచ్చి యచట నొకరీతి విగ్రహారాధక మతమవలంబించి దేవాలయము నలంకరించుట మొదలయినపనులలో కాలముపుచ్చఁజొచ్చెను. ఆకాలములో నాదేవాలయములో నాచార్యుఁడుగా నుండి పనిచేయుచుండిన రివరెండు బెసెంటుగారిని ౧౮౬౭వ సంవత్సరమునందు డిసెంబరునెలలో ననఁగా తనకిరువది యేండ్లప్రాయ మప్పుడీ దొరసానిగారు వివాహమాడిరి. ఆయనకు భార్యగా నున్నప్పుడీమె యొక వార్తాపత్రికకు కథలువ్రాసి కొంతసొమ్ము సంపాదించెను. ఈమె యుపవాసముల వలని ఫలమునుబోధించుచు మొట్టమొదట నొకచిన్న పుస్తకమును ప్రచురించెను. ఆటుతరువాత నామె విగ్రహారాధనమును క్రైస్తవమతమును గూడవిడిచి కొంత కాలము పరిశుద్ధాస్తిక మతమునవలంబించి దానినిగూడ విడిచి నాస్తికురాలయ్యెను. అప్పుడామె క్రైస్తవమతమునకు ప్రతికూలముగా నొకచిన్నపుస్తకమును జేసి పేరు లేకుండ ప్రచురముచేసితరువాత దానిని తన "నాస్తికత్వమునకు నామార్గము" అను

పుస్తకమునకు మొదటిప్రకరణమును గాఁ జేసెను. ఇట్లు నాస్తికురాలయిన తరువాత నీమె భర్తను విడిచిపెట్టి మరల తల్లి వద్దఁ జేరి యక్కడ రోగుల కుపచారము చేయుట వలనను వృత్తాంతపత్రికలకు వ్రాయుటవలనను గొంతధనమప్పుడప్పుడు సంపాదించుచుండెను. ఈమెకు భర్తతో సంసారము చేయుచున్న కాలములో నిద్దఱుబిడ్డలు పుట్టిరి. వారిలో ప్రథమశిశువు కొడుకు; రెండవశిశువు కూఁతురు. ఈ పుత్రిక యేడవనెలలో దగ్గు చేత మిక్కిలిబాధపడి, చావవలసిన దేమరల బ్రతికెను. ఆశిశువు దగ్గుచేత బాధపడుచున్న కాలములో నిరపరాధినియైనపిల్లకటువంటిబాధనుగలిగించినందునకయి దేవునియందాగ్రహము పొందినదయి యీశ్వరభక్తిని విడిచి హృదయములో నాస్తికురాలయ్యెను. ఆకాలమునందు ౧౮౬౦వ సంవత్సరము మొదలుకొని "నేషనల్ రిఫార్మర్" అను వారపత్రికను స్థాపించి ఛార్లెస్ బ్రాడ్లాదొర గారు నాస్తికమతమును వ్యాపింపఁజేయుటకై పనిచేయుచుండిరి. ౧౮౭౪వ సంవత్సరమునందు బెసెంటుదొరసానిగా రాపత్రికయొక్క యొక సంచికను చదివి బ్రాడ్లాదొరగారియొద్దకుఁబోయి తానునాస్తికమతము నవలంబించెదనని బహిరంగముగాఁజెప్పఁగా, ఆయన యీమెనొక సామాజికురాలినిగాఁ జేర్చుకొని చిన్నజీతమేర్పఱిచి తనపత్రికను నడుపుటలో నొకపనియిచ్చెను. అప్పటినుండియు నీమె యాదొరగారితోఁగలిసి యావారపత్రికను నడుపుటలో సహాయపడుచు, పదునేను సంవత్సరములు నాస్తికమతమును వ్యాపింపఁ జేయుటలో తనశక్తియుక్తుల నుపయోగించి పనిచేసెను. బ్రాడ్లాదొరగారు దేవుఁడు లేఁడని వాదించెడు నాస్తికులలోఁ జేరినవారుమాత్రమేకాక మనుష్యులకాత్మలేదని వాదించెడియనాత్మవాదిగాకూడనుండిరి. ఆయనతోఁగలిసి బెసెంటుదొరసానిగా రాత్మలేదను సిద్ధాంతమునే యవలంబించి మహోత్సాహముతోఁ బనిచేసితత్మతమును వ్యాపింపఁజేయుటకయి చేతనయినంతకృషి చేసినయిల్లాలు.

మాల్థస్ అనునింగ్లీషువాఁడొకఁడు ౧౭౯౮వ సంవత్సరమునందు జనసంఖ్య యంతకంతకు వృద్ధియగుచున్నదనియు, ఆప్రకారముగా దినదినాభివృద్ధిఁజెందుచు వచ్చినపక్షమున జనులు జీవనాధారము లేక బాధపడవలసి వచ్చుననియు, కాఁబట్టి జనాభివృద్ధిని తగ్గించుటకయి వయసుమీఱిన తరువాత వివాహములాడుచుండుటయుక్తమనియు, ఒక పుస్తకమును వ్రాసెను. అతఁడు చూపినమార్గము నవలంబించి సంతానము వృద్ధికాకుండుటకయి మఱికొన్ని క్రొత్తమార్గములనుజూపుచు ౧౮౭౭వ సంవత్సరమునందు బ్రాడ్లాగారును బెసెంటుగారును గలిసి యొకపుస్తకమును బ్రకటించిరి. ఆపుస్తకములో ప్రదర్శింపఁబడిన మార్గము లాక్షేపణీయములుగాను నీతిభంజకములుగాను వ్యభిచారమునకు ప్రోత్సాహకములుగాను నున్నవని నిర్ణ

యించి యధికారులా పుస్తకమును ప్రకటింపవలదని యాజ్ఞాపింపఁగా బారమాన నందున బ్రాడ్లాగారికిని బెసెంటుగారికిని చెఱియాఱు మాసములును కారాగృహ వాసశిక్షయు ౨౦౦ పౌనులు (రు ౩౦౦౦-౦-౦) ధనదండనమును విధింపఁబడెనుగాని యుపరిసభలో శిక్షరిసివేయఁబడినది. ఆపుస్తకమునంతటితో ప్రచురించుటమాని వేసి తరువాత బెసెంటుదొరసాని గారించుమించుగా నటువంటివిషయముల నేగల మఱియొకపుస్తకమును ప్రచురించిరి.

కొంతకాలమయిన పిమ్మట బెసెంటుదొరసానిగారనాత్మవాదమును విడిచి ౧౮౮౯ వ సంవత్సరమునందు హెర్బర్టు బర్రోసదొరగారితోఁ గలిసి దయ్యములు మొదలయిన భూతముల శక్తులను విమర్శించుపనిలోఁ బ్రవేశించిరి. ఆకాలమునందే యీమె బ్లావట్‌స్కీదొరసానిగారిపుస్తకములను జదివి రెండుసారులామెదర్శనము చేసి యామె మొగమును జూచినతరువాత హాగ్సను దొరగారి పుస్తకము నావలఁ బాఱవైచి ౧౮౮౯ వ సంవత్సరము మెయినెలలో దివ్యజ్ఞానసమాజమునఁ జేరి తుదకు నేఁడు హిందూమతమవలంబించి మహోత్సాహముతో పనిచేయుచున్నది. ఇప్పటి కిన్నిమార్పులనుబొందిన యీమెకుముందేమి మార్పులగునో యెవ్వరుచెప్పఁగలరు? సంతానవృద్ధి కాకుండుటకయి యిప్పుడీమె యోగమార్గమును కనిపెట్టినందున నే తద్విషయమయి తానదివఱకు ప్రచురించిన పుస్తకమును మరలముద్రింపకుండు టకును దాని స్వాతంత్ర్యము నెవ్వరికిని విక్రయింపకుండుటకును ౧౮౯౧ వ సంవత్సరమునందు నిశ్చయముచేసికొనెను. తానుసత్యమని నమ్మినదాని కనుగుణముగా నట్టినిర్ణయముచేసికొనుట యెంతయు శ్లాఘాపాత్రముగా నున్నది. ఈమె కడచిన డిసెంబరునెలలో మనపట్టణమునుండి చెన్నపట్టణమునకు వెళ్ళినతరువాత తాను హిందూమతము నవలఁబించితినని బహిరంగముగా ప్రచురించి, అన్నాబాయియని క్రొత్తపేరుపెట్టుకొని మొగమున కుంకుమబొట్టు ధరించెను. హిందూమతమవలం బించినను, ఈమెయిప్పుడును దేవుఁడున్నాఁడని నమ్మదు; దేవతలనుమాత్రము నమ్మును. ఈమెయిప్పుడు విగ్రహారాధనము వర్ణభేదమొదలైనవి మంచివనియు, సర్వశాస్త్రములలోను హిందూశాస్త్రములు సర్వోత్కృష్టములనియు, సర్వజనుల లోను హిందువులు బుద్ధిమదగ్రగణ్యులనియు, సమస్తభాషలలోను సంస్కృత ముత్తమమైనదనియు, హిందువులకుఁగల జ్ఞానమునుబట్టి చూడఁగా పశ్చిమఖండ విద్వాంసులు వారిపాదదాస్యమునకైన పనికిరారనియు, పశ్చిమఖండవాసులు సర్వ మును హిందువులగ్రంథములలోనుండి దొంగిలించిరనియు, బోధించుచున్నది; తాను పూర్వజన్మమునందు హిందూపండితుఁడననియు ముందుజన్మమునందు మరల హిందూ దేశమున జన్మింతుననియుఁగూడ చెప్పుచున్నది.

హైదరాబాదురాష్ట్రము.

హిందూదేశమునందలి స్వదేశీయరాజ్యములలోనెల్ల హైదరాబాదురాష్ట్రము మిక్కిలిపెద్దది. దాని వైశాల్యము ౮౨౬౯౮ చదరపుమైళ్ళు; బీరారుదేశమును కూడ కలుపుకొన్నపక్షమున ౯౭౦౦౦ ల చదరపుమైళ్ళు. ఈరాజ్యము ౧౮౯౧ వ సంవత్సరమునచేసిన జనపరిగణనను బట్టి ౧౧౫౩౭౦౪౦ జనులున్నారు బీరారుతోఁ గూడఁ జేర్చిన పక్షమున నించుమించుగా ౧౪౦౦౦౦౦౦ జనులుందురు; వీరిలో పదవపాలు మహమ్మదీయులు. ఈ రాజ్యమువలన సంవత్సరమునకు మూడుకోట్లరూపా



H. H. THE NIZAM OF HYDERABAD.

యలువచ్చును. ఈదేశమునకు రాజధానియైన హైదరాబాదునగరము మూసీ నదిమీఁదనున్నది. గోదావరి, కృష్ణ, తుంగభద్ర మొదలగు నదులుకూడ నీదేశములోఁ బ్రవహించును. ౧౮౯౧వ సంవత్సరమున హైదరాబాదునగరమున ౩౧౫౪౫౦ జనులుండిరి. ఈపట్టణముయొక్క చుట్టుకొలత ఆఱుమైళ్ళు; దీని సమీపమునందున్న సికందరాబాదునగరమునందింగ్లీషువారిసేనయుండును.

ఇప్పుడీదేశమును పాలించుచున్న నవాబు మీర్ సర్ మహబబ్ అలీఖాన్, బహదూర్ అసఫ్జాగారు; ఈయన ౧౮౬౬వ సంవత్సరము ఆగష్టునెల ౧౭వ తేదిని జననమొందెను. తండ్రిగారైన అఫ్జల్ ఉద్దౌలాగారు మృతినొందఁగా, ఈయన ౧౮౬౯వ సంవత్సరము ఫిబ్రవరి ౨౬వ తేదిననఁగా తమమూఁడవయేట నే సింహాసనమునకువచ్చిరి. అయినను ౧౮౮౪వ సంవత్సరమున దీయనకుయుక్తవయస్సు వచ్చినతరువాత రాజప్రతినిధిగారైన రిపన్ ప్రభువుగారు వీరి రాజధానికివచ్చి యీయనను పట్టాభిషిక్తుని జేసిరి. ఈనవాబుగారు తమపూర్వులవలెనే యింగ్లీషు ప్రభుత్వమువారియెడల విశ్వాసమును రాజభక్తియుఁగలవారయి తమరాష్ట్రములోని జనులక్షేమమును విచారించువారుగానున్నారు. ౧౮౮౫వ సంవత్సరమునందు ఈజిప్టు దేశములోయుద్ధము పొసఁగినప్పుడింగ్లీషువారికితోడుగా వీరుతమసేనల నక్కడకుఁ బంపెదమని తెలిపియున్నారు. ౧౮౭౪వ సంవత్సరమునందు తమదేశమున నయోమార్గము వేయించి ధూమశకటములు నడుచుటకేర్పాటుచేసినారు. ౧౮౯౨వ సంవత్సరము నవంబరునెలలో నప్పటిరాజప్రతినిధిగారగు లాండ్సుడౌన్ ప్రభువుగారు వీరి రాజధానికి విజయంచేసిరి. అంగరక్షకసైన్యముగాక వీరికి ౬౦౨౭ గుఱ్ఱపుదళములును, ౨౪౬౬౭ కాల్బలమును, ౩౫ పిరంగులును గలవు. ఈయన తనరాష్ట్రమునందు విద్యాశాలలును, వైద్యశాలలును, బట్టలునేయుయంత్రములును స్థాపించి దేశమును మంచిస్థితికిఁదెచ్చియున్నారు

ఈరాష్ట్రమును ముఖ్యముగా వృద్ధిపఱిచినవారు నబాబుగారి బాల్యదశలో రాజప్రతినిధిత్వము వహించి వీరికిప్రధానమంత్రిగానుండి సుప్రసిద్ధులయిన సర్ సలార్జంగుగారు. ఆయన ౧౮౨౯వ సంవత్సరమున జన్మించిరి. ఆయన పూర్వులు యవనదేశములోని మదీనానగరమునుండివచ్చి కొంకణదేశము నివాసముగాఁజేసి కొనిరి. వారుబీజపుర నబాబులతో సంబంధముచేసి యిప్పటి నబాబుగారి మూల పురుషుఁడు హైదరాబాదు రాజ్యమును స్థాపనచేసినప్పటినుండియు నీసంస్థానమున పరంపరగామంత్రులుగానుండుచువచ్చిరి. పినతండ్రియైన సర్జాఉల్ముల్కుగారు౧౮౫౩ సంవత్సరమునందుమృతినొందఁగాసర్ సలారుజంగుగారువారిస్థానమునతమ పందొమ్మి దవయేట మంత్రిపదమును వహించిరి. ఈసంవత్సరమునందేనబాబుగారిదయినబీరారు



THE LATE SIR SALAR JUNG.

దేశమింగ్లీషువారియధీనము చేయబడినది. అటువంటి మంచిదేశమును తమయధీనము చేసికొన్నందునకయి యీరాష్ట్రములోనిమహమ్మదీయులందఱికిని ఇంగ్లీషువారిమీఁదమిక్కిలికోపముగానుండెను. సలార్జంగు మంత్రిపదమును వహించినకాలములో రాష్ట్రముమిక్కిలి హీనదశలోనుండెను; కోశములో ధనములేదు; పన్నులువేయు పద్ధతి సరిగానుండలేదు; రాజధానియందు మతావేశము మొదలగు హేతువులచేత గొప్పవారుపరస్పరద్వేషమును వహించియుండిరి. అందుచేతపరిపాలనమును సంస్కరించుటకుపూని సాలార్జంగుగారు తమజీతమునుతగ్గించుకొని యితరరాజకీయోద్యోగులజీతములనుగూడ కొంతవరకుతక్కువచేసిరి; రక్షకసేనలను బలపఱచి నిష్కారణకలహములకు కారకులుగానుండెడి యరబ్బులు రోహిలాలు మొదలగువారుసాధ్యమయినంతవఱకు క్రొత్తగా హైదరాబాదుకు రాకుండఁజేసిరి. వీరిట్లుదేశసంస్కారము చేయుచుండఁగా ౧౮౫౭వ సంవత్సరమునందు త్తరహిందూస్థానములో సిపాయిలింగ్లీషువారిమీఁద తిరుగఁబడి యనేకఘోరకృత్యములను జరపిరి; ఢిల్లీమొదలయినస్థలములు కలహకారుల యధీనములయినవి; రాష్ట్రములోని ప్రజలింగ్లీషువారిమీఁద ద్వేషమువహించి కలహమునకు కాలుద్రవ్వుచుండిరి; ఈసమయములో నేనవాబుమృతుఁ

డఁగుటకూడ తటస్థించెను. ఇట్టి యిన్ని చిక్కులు వచ్చినను వెనుకఁదీయక, ప్రజలు తన్ను ద్వేషించి తన ప్రాణములు గొనఁ బ్రయత్నములు చేసినను భయపడక, తా నింగ్లీషువారి పక్షమున నిలిచి యింగ్లీషువారిమీఁది యుద్ధమునకు దీకొనిన రోహిల్లాలను శిక్షించుట యేకాక సేనల నుత్తరహిందూస్థానమునకుఁ బంపి కలహము నడఁచుటలో నెంతో సహాయుఁడయ్యెను. ఇట్లు చేయక సలార్జంగుగారు కొంచెము పేక్ష చేసి యూరకుండిన పక్షమున, కలహము ప్రబలి చెన్నపురి రాజధానులలోఁ గూడ బయలుదేఱి యింగ్లీషువారికి స్వరాజ్యసంరక్షణము దుర్భరమయి యుండును. ఈ కలహ మడఁగిన తరువాత సలార్జంగుగారు మరల స్వరాష్ట్రము యొక్క వృద్ధికయి పని చేయఁబూనుకొనిరి. ఈయన పరిపాలన మారంభించిన యిరువది సంవత్సరములలో దేశము యొక్క యాదాయము డెబ్బదినాలుగు లక్షలనుండి రెండుకోట్ల యేఁబది లక్షలకు పెరిగినది. మునుపున్నదానికంటె జనసంఖ్య సగము హెచ్చినది; మంచిబాటలు, అయోమార్గములు, చెఱువులు, విద్యాశాలలు మొదలయినవి ప్రబలినవి; దేశము యొక్క స్థితిని బాగుపఱిచి యీయన యూరపుఖండమునకు యాత్ర చేసి యెల్లవారిచేతను గౌరవము నొంది మరల స్వదేశము చేరిన తరువాత నింగ్లీషువారి యధీనములో నున్న బీరారుదేశమును రాబట్టుటకయి కొంత ప్రయత్నము చేసెను. అందుచేత నప్పుడు రాజప్రతినిధిగా నుండిన లిట్టను ప్రభువుగారీయనను కొంత యనాదరణ చేసి కష్టకాలము నందీయన యింగ్లీషువారి పక్షమున నిలిచి చేసిన మహోపకారము నైనఁ దలఁపక చిక్కులు పెట్టి యవమానముకొనునట్లు చేయఁజూచిరి గాని యింతలో రిపన్ ప్రభువుగారు రాజప్రతినిధిగా వచ్చి సలార్జంగుగారియందు పూర్వపు గౌరవమును మైత్రిని గనఁబఱిచి వారి యధికారము నిరంతరాయముగా చెల్లునట్లు చేసిరి. ఇట్లుండి సర్ సలారుజంగుగారు ౧౮౮౩ వ సంవత్సరమున వాంతిభేదివలన కాలధర్మము నొందిరి.

హైదరాబాదు రాజ్యమును స్థాపించిన మూలపురుషుఁడు ఔరంగజేబు యొక్క సేనానాయకుఁడుగానుండి ౧౬౮౭ వ సంవత్సరమున గోలకొండ విజయపుర రాష్ట్రములను జయించిన గాజీఉద్దీను కుమారుఁడైన అసఫ్ జాయను నతఁడు. ఇతఁడు ౧౭౧౩ వ సంవత్సరమున మొగలాయి చక్రవర్తిచేత హైదరాబాదు దేశమునకు సుబాదారుగా నియమింపఁబడి తరువాత స్వతంత్రుఁడయి నూటనాలుగు సంవత్సరములు బ్రతికి ౧౭౪౮ సంవత్సరమున పరలోకగతుఁడయ్యెను.

K. RAMANUJACHARIAR AVERGAL, M. A. B. L. F. M. U.

(౧) శా. శ్రీవైకుంఠపురిన్ సిరిన్ దరిని నర్తింపఁజేసి యింపొందు చో
దేవానీకము సూచియిచ్చుట తటిద్దీప్తాభ్ర పెట్లయ్యె నం
చావిష్టాపను లైన నవ్వహరి నిత్యంబోవు రామానుజా
ఖ్యాఖ్యాతు కిలాంబివంశజలధి ప్రాంచత్సుధాధాముగన్.

(౨) మ. ఘనమౌ సర్వకలాసమాజమది విఖ్యాతుండవౌ నీవు మ
న్ననచే నిచ్చె యెఫెమ్యటన్న బిరుదున్ దానెగాదెన్ ఖ్యాతి యు
న్నునునేమన్ వరచంపకోత్పలముల న్నూఱెంచి కన్నన్నఁగన్
గనఁగా మన్నన గిగ్గినేడో హొహొ సద్గర్వప్రవామోదముల్.

(౩) చ. ఘనకులమౌ నకలాధికత ఖ్యాత దయాతిశయంబు సత్యమున్
ఘనుతసుబుద్ధి పద్మభవ విష్ణుభవాన్విత భక్తి గల్గు నీ
కును దియగౌరవంబె పదకుంఠితశక్తి విధాత నీకొసం
గినఘనతన్ నరాళియొకింగాన్ మదినెంచుము దెల్పకుండినన్.

(౪) ఉ. నీవిడు విద్య నీవతి వినీతులకిచ్చెడు శిక్ష నీదు వి
ద్యావిభవార్థులా జనులయందభిమానము నీగుణంబులన్
నీవరకీర్తితాపెరపి నేర్పెడ మూర్ఖులకైన నీమహా
త్మ్యావిరళత్వమన్న కలాంఛితు లెంచుట నిన్నుభాగ్యమే.

(౫) ఉ. ఆర్యుఁడవు నీతిమంతుఁడవు మహాత్ముఁడవు ఘోరతమోంధకార స
త్సూర్యుఁడవు ప్రిన్సిపల్లవుచు దూరము సత్వరి చెంతజేరి యా
చార్యము నీది మెచ్చి ఘనతన్ జయమంది సుఖంబుగాంచి ని
చర్యలె సన్నుతింపరె యజస్రము శిష్యులు సత్కృతజ్ఞతన్.

(౬) చ. నుతకవితా ప్రభావ సువినోదితపండిత సత్తముండ వ
ప్రతిమకలావిధానివి విరాజితనిర్మల కీర్తిచంద్రికా
యుతుఁడవు నీ స్తవం బతిశయోక్తి స్వభావవరోక్తి జేయఁబే
వితరణకర్ణ శౌర్యపృథివీధరభోగసురావళీశ్వరా.

(౭) ఉ. ఇన్నియనంగనేల దివిజేశ్వరభోగి సమద్విపతు రా
ట్సన్నుతపాదతో యజుఁడు సర్వకలాభరణుండు భూవరుం
డున్నతరాజ్యధూర్వహుఁడు నుత్తమ వైఖరి గారవింపఁడే
నిన్నిటు లేదినన్ మదిని నేర్తుమె యేమనువింపగానినన్

---

(౮) సీ. విద్యయు సత్యంబు వితరణంబె వ్వాని వలనభూషణమొంది యలరుచుండు
కామము క్రోధము నామత్సరితయు నెవ్వాని జెందక భయంపడుచునుండు
పేర్పరబాలురు వినయంబున నెవని శిష్యులై గర్వంబు జెందుచుంద్రు
బంధువుల్ మిత్రులు బహువిధంబులుగ నెవ్వానినుతింత్రు భావంబులందు,
భూమి నాకీలాంచి రామానుజాచార్యు
డెమెచి నెన్నె శ్లాఘ్యు సమధికుండు
వరలుగాత రాయబహదూరు కేసీయ
పైయునగుచు సతత సౌఖ్యమొంది.

ACKNOWLEDGMENT.

మ॥రా॥రా	రు. అ. పై.
,, పి- సీతారామయ్యగారు అస్కా-	... ౩- ౦- ౦
,, మేనేజరు పచ్చప్పాస్ కాలేజీరీడింగురూము చెన్నపురి-	... ౩- ౦- ౦
,, బి- వెంకటచలపతిరావుగారు ఆలమూరు-	... ౩- ౦- ౦
,, కే- రామలింగశాస్త్రిగారు భోజవరము-	... ౩- ౦- ౦
,, యల్-వి- చలపతిగారు విజయనగరము-	... ౩- ౦- ౦
,, కే- పేరయ్యగారు వడ్లమూరు-	... ౨- ౮- ౦
,, గొ- బంగారమ్మగారు విజయనగరము-	... ౨- ౬- ౦
,, త- వెంకటసుబ్బారావుగారు రాజమండ్రి-	... ౨- ౦- ౦
,, యమ్- వీరభద్రయ్యగారు బందరు-	... ౨- ౬- ౦
,, వి- లక్ష్మీనరసింహముగారు బుచ్చిరెడ్డిపాలెము-	... ౩- ౦- ౦
,, యస్- హనుమంతరావుగారు సబుఅసిస్టాంటు యిన్స్పెక్టరు ఆఫ్‌స్కూల్సు అనంతపూరు-	... ౪-౧౨ ౦
,, జి- శంకరరావుగారు మదనపల్లి-	... ౩- ౦- ౦
,, యల్- నరసింహాచార్యులుగారు పెద్దాపురము-	... ౨- ౮- ౦
,, ప్రెసిడెంటు సుమనోమనోవినోదయముసభ అనంతపూరు	... ౩- ౦- ౦
,, పోషకులు—శ్రీరాజాగోడెనారాయణ గజపతిరాయణం బహద్దరు జమీందారుగారు విశాఖపట్టణము.	...౧౨- ౦- ౦
,, ఇ- రామరాజుగారు పెనుమంట్ర.	... ౩- ౦- ౦

మ॥రా॥రా	రు- అ- పై-
,, సి.యచ్- సుబ్బారావుగారు పర్లాకిమిడి.	... ౨- ౦- ౦
,, ప్రెసిడెంటు వి- యస్- అసోసియేషన్ పల్లనూరు	... ౧- ౮- ౦
,, వి- నారాయణరెడ్డిగారు నోసము-	... ౨- ౬- ౦
,, టి- లక్ష్మణసైక్వార్ వరంగల్-	... ౩- ౦- ౦
,, పి- నంబురుమాల్ సెట్టిగారు చెన్నపురి-	... ౧-౧౦- ౦
,, వి- రఘురామముగారు డిటో-	... ౨- ౦- ౦
,, వి. కోదండరామయ్యగారు బెజవాడ-	... ౩- ౦- ౦
,, రేమే- సుందరరామశాస్త్రులుగారు కాకరపర్రు-	... ౨- ౬- ౦
,, వి- పిచ్చయ్యగారు కడప-	... ౨- ౬- ౦
,, టి- శేషయ్యగారు గుర్జ-	... ౩- ౦- ౦
,, టి- రామయ్యగారు. చెన్నపురి.	... ౨- ౨- ౦
,, రేమే- రంగారావుగారు పలివెల.	... ౩- ౦- ౦
,, వు- నాగభూషణంగారు ఏలూరు.	... ౩- ౧- ౦
,, టి- శ్రీనివాసాచార్యులుగారు గల్ బర్గ	... ౩- ౦- ౦
,, నామే- కృష్ణయ్యగారు సెక్రటరీ రీడింగురూము బాపట్ల.	... ౩- ౦- ౦
,, శ్రీరాజా వెల్లంకి వెంకటకృష్ణారావు బహద్దరు జమీందారుగారు శనివారపేట.	... ౩- ౦- ౦
,, యస్- రంగయ్యసెట్టిగారు చెన్నపురి.	... ౦-౧౨- ౦
,, టి- శేషగిరిరావుగారు మదనపల్లి.	... ౩- ౨- ౦
,, సెక్రటరీ రీడింగురూము తిరుపతి.	... ౨- ౦- ౦
,, ఏ- జానకిరామయ్యగారు విశాఖపట్టణము.	... ౩- ౧- ౦
,, మా- శేషాచలంగారు గరికపర్రు-	... ౨- ౪- ౦
,, వై- లక్ష్మీనరసయ్యగారు కాటులము.	... ౩- ౦- ౦
,, సెక్రటరీ టవున్ హాల్ కమిటీ శ్రీకాకుళము.	... ౩- ౦- ౦
,, సెక్రటరీ రీడింగురూము రసుల్ కొండ.	... ౩- ౧- ౦
,, శ్రీరాజా నల్లపరాజు మీర్జా సీతారామచంద్రరాజు బహద్దరుగారు తుని.	... ౩- ౦- ౦
,, కే- వెంకటహనుమంతరావుగారు బెజవాడ.	... ౨- ౮- ౦
,, యచ్-యచ్- శ్రీ మహారాజా అఫ్ బొబ్బిలి.	... ౯-౧౨- ౦

మ॥రా॥		రు. అ. పై.
,,	చిర్రావూరి విశ్వనాథశాస్త్రిగారు విజయనగరము. ...	౬- ౦- ౦
,,	పీ-వై. సుబ్బారావుగారు హైద్రాబాద్. ...	౨- ౮- ౦
,,	యే- కామేశ్వరరావుగారు బరహంపూరు ...	౩- ౦- ౦
,,	యస్- జగన్నాయకులుగారు సిరిగడ అస్కా. ...	౩- ౦- ౦
,,	పి- జగన్నాథంసెట్టిగారు చెన్నపురి- ...	౩- ౦- ౦
,,	టి- చిదంబరరావుగారు కర్నూలు- ...	౩- ౦- ౦
,,	సి-యచ్ వెంకటేశ్వరలుగారు బాపట్ల- ...	౨- ౨- ౦
,,	భాకర రంగారావుగారు, చాకరిపేట- ...	౩- ౦- ౦
,,	టి- శ్రీనివాసరావునాయుడుగారు హైదరాబాదు ...	౩- ౦- ౦
,,	యే- కృష్ణస్వామిగారు రాయచోటి- ...	౩- ౦- ౦
,,	యే- కృష్ణమాచార్యులుగారు కాకినాడ- ...	౩- ౦- ౦
,,	యన్- వాసుదేవరావు పంతులుగారు మడకాసిర ...	౨- ౮- ౦
,,	జి-వి-యల్- నరసింహంగారు శ్రీకూర్మం ...	౨- ౨- ౦
,,	కే- వెంకటసుబ్రహ్మణ్యంగారు వక్కచింతలపూడి- ...	౨- ౮- ౦
,,	యచ్-వి- నంజుండయ్యగారు సబుజెడ్జి బెంగుళూరు- ...	౩- ౦- ౦
,,	ఆర్- శ్రీరాములుశాస్త్రిగారు బియే-బియల్ చెన్నపురి. ...	౩- ౦- ౦
,,	యన్. భీమారావుగారు పెనుకొండ. ...	౩- ౦- ౦
,,	సి. యమ్. కుప్పస్వామినాయక్ గారు బెంగుళూరు- ...	౧- ౦- ౦
,,	బి. జగన్నాథంపట్నాయక్ గారు రఘునాథపురము. ...	౨- ౨- ౦